పత్రికాప్రకటన కాకినాడ, 21.2.2019

సిమిలార్ ఎంట్రీలు, లాజికల్ సమాచార లోపాలను సవరించి స్వచ్ఛమైన జీరో ఎర్రర్ ఓటరు జాబితాలను సిద్ధం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలియజేశారు.

గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది, ఎన్నికల కమీషన్ రిగ్యులేటరీ ఆడిట్ టీమ్స్ హెడ్ వినోద్ ఝుట్సీ లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిభిరాల నిర్వహణ, ఓటరు జాబితాల స్వచ్ఛీకరణ, నూరు శాతం ఎపిక్ కార్డుల పంపిణీ, ఓటరు జాబితా ఎంట్రిలకు సంబంధించి డెమోగ్రాఫికల్లీ సిమిలార్ ఎంట్రీలు, లాజికల్ ఎర్రర్ల పరిశీలన, సవరణ అంశాలపై సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కమీషన్ రిగ్యులేటరీ ఆడిట్ టీమ్స్ హెడ్ వినోద్ ఝుట్సీ మాట్లాడుతూ ఓటరు జాబితాలో సిస్టమ్ జనరేషన్ ద్వారా గుర్తించిన సిమిలార్ ఎంట్రీలు, లాజికల్ ఎర్రర్లతో పాటు, జాబితాలకు సంబంధించి రాజకీయ పార్టీల నుండి అందిన ఫిర్యాదులపై కూడా సమగ్రమైన పరిశీలన నిర్వహించాలని సూచించారు. వీటిపై సుమోటో తొలగింపులు చేపట్టరాదని, ఫారమ్-7 దాఖలు ద్వారా నిశిత పరిశీలన జరిపి సిఈఓకు సమాచారం సమర్పించిన తగు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే నామినేషన్ల స్వీకరణ గడువు ఆఖరి తేదీ వరకూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిరంతర ప్రక్రియగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు శిభిరాలు నిర్వహించాలని, ఈ శిభిరాల గురించి విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన వారందరూ ఓటు నమోదు పొందేలా చైతన్య పరచాలని కోరారు. ప్రత్యేక శిభిరాలలో ఓటరు జాబితాలతో పాటు, ఫారమ్-6 ద్వారా నమోదు కొరకు అందిన క్లెయిమ్‌లన్నిటీని కూడా అదే శిబిరాల్లో ప్రదర్శించాలని సూచించారు. ఫారమ్-6 ధరఖాస్తులను బల్క్ విధానంలో గంపగుత్తగా స్వీకరించవద్దని తెలిపారు. వివిధ జిల్లాలకు సంబంధించి ముద్రించిన ఎపిక్ కార్డులను ఆయా జిల్లాలకు పంపిస్తున్నామని, తూర్పు గోదావరి జిల్లాకు ఈ కార్డులు ఈ నెల 28, మార్చి 1వ తేదీలలో పంపుతున్నామని తెలియజేశారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా పాల్గొంటూ జిల్లాలో ఈ నెల 23, 24 తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు శిభిరాల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టామని, వివిధ మాద్యమాల ద్వారా ఈ శిభిరాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరామని తెలియజేశారు. అలాగే డిగ్రి, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాళ్ల సహకారంతో అన్ని కళాశాలలో ఈ శిభిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఓటరు జాబితాలకు సంబంధించి 14,960 సిస్టమ్ జనరేటెడ్ సిమిలర్ ఎంట్రీలు గుర్తించగా వీటిలో అదే నియోజకవర్గంలో గుర్తించిన వాటిని ఈఆర్ఓలు, వివిధ నియోజకవర్గాల పరిధిలో గుర్తించిన వాటిని జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలోను నిశిత పరిశీలన నిర్వహిస్తున్నామని, రెండు అంతకు మించి జిల్లాల పరిధిలో గుర్తించిన వాటిని సిఈఓ పరిశీలనకు సమర్పిస్తున్నామని, వారం రోజుల్లోపు ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని తెలియజేశారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లాలో పర్యటిస్తున్న ఎన్నికల కమీషన్ రిగ్యులేటరీ ఆడిట్ టీమ్ సభ్యులు టి.సి.కోమ్, యం.సి.శర్మ, శివకుమార్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విశాల్‌గున్నీ, డిఆర్ఓ యం.వి.గోవిందరాజులు, జడ్‌పి సిఈఓ విద్యాసాగర్ పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)